క్లుప్తంగా

చెస్ గ్రాండ్ మాస్టర్‌ను అభినందించిన స్పీకర్



బాన్సువాడ: చెస్ గ్రాండ్ మాస్టర్ ఉప్పల ప్రణీత్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరింత కష్టపడి రాష్ట్రానికి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ప్రణీత్ తండ్రి ఉప్పల శ్రీనివాస్, రైతు నగర్, తిమ్మాపూర్ సర్పంచులు నాగేశ్వర్‌రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు రావడం హర్షణీయం



బాన్సువాడ: నాచుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల గంగారాం దళితరత్న అవార్డును మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా అందుకోవడం హర్షణీయం అని దళిత సంఘం జిల్లా అధ్యక్షుడు నక్కి విజయ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



పిట్లం: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విజయ్‌కొండ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన హెడ్ కానిస్టేబుల్ సాయగౌడ్‌తో కలిసి పిట్లంలో ప్రజలకు వాటిపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్, ఏటీఎంకు సంబంధించిన వివరాలను అడిగితే ఇవ్వరాదని సూచించారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



బిచ్కుంద: ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పుల్కల్ గ్రామంలో రైతు కూలీలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మూడు ఎకరాల భూమి, ప్రతి ఇంటికి దళిత బంధు పథకం హామీ ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, మండల నాయకులు హనుమండ్లు, శివాజి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీల్లో చేర్పించండి



గాంధారి: పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ కాలేజీల్లోనే చేర్పించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శుక్రవారం గాంధారిలో ఇంటింట తిరిగి ప్రచారం చేశారు. ప్రభుత్వ కళాశాల్లో కల్పిస్తున్న బోధన, సౌకర్యాలు తదితర విషయాలను విద్యార్థుల తల్లి దండ్రులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మణ్, విజయ్ కుమార్, స్వప్న, రమేష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ మంజూరు



నస్రుల్లాబాద్: నస్రుల్లాబాద్‌కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మంజూరైనట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ వెల్లడించారు. శుక్రవారం ఆ యన నస్రుల్లాబాద్‌లో మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పీహెచ్‌సీ మంజూరుకు స్పీకర్ పోచా రం శ్రీనివాస్ రెడ్డి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్య విఠల్, కో ఆప్షన్ సభ్యుడు మాజీద్ ఖాన్, నాయకులు ప్రతాప్, కందిమల్లేష్, మైశాగౌడ్, ప్రభాకర్‌రె డ్డి, రాము, నర్సింలు గౌడ్, అంజయ్య పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సంబరాలు..



సదాశివనగర్‌లో..



బీబీపేటలో..



భిక్కనూరులో..



కామారెడ్డిలో..

- ఉద్యోగాల క్రమబద్ధీకరణకు గ్రీన్‌సిగ్నల్
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

సాక్షి, నెట్‌వర్క్: వీఆర్‌ఏల క్రమబద్ధీకరణకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడంతో జిల్లా వ్యాప్తంగా వీఆర్‌ఏలు శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వీఆర్‌ఏల సంఘం ప్రతినిధులు భిక్కనూరులో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పే స్కేల్‌ను కూడా అమలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం అభినందనీయం అని వారు పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వీఆర్‌ఏలకు సీఎం తీపి కబురు చెప్పారని తాడ్వాయిలో వీఆర్‌ఏల హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి కన్వీనర్ ముదాం చిరంజీవి పేర్కొన్నారు. అదేవిధంగా కామారెడ్డికి మెడికల్ కళాశాల మంజూరు చేసేందుకు కృషి చేసిన గంప గోవర్ధన్ చిత్రపటానికి భిక్కనూరు, బీబీపేటలో పాలాభిషేకం చేశారు.



నస్రుల్లాబాద్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



జుక్కల్‌లో..



లింగంపేటలో..

మొక్కలను సంరక్షించాలి..

కామారెడ్డి రూరల్: హరితహారంలో నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని ఎంపీడీవో శంకర్‌నాయక్ సూచించారు. శుక్రవారం వాటరింగ్ డేను పురస్కరించుకుని కామారెడ్డి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని మొక్కలకు నీళ్లు పట్టారు. మొక్కలతోనే మానవాళి మనుగడ కొనసాగుతుందన్నారు.

పిట్లం: నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం వాటర్ డే సందర్భంగా మండలంలోని కారేగాం గ్రామంలో నాటిన మొక్కలకు నీళ్లు పట్టారు. అనంతరం ప్రత్యేక పారిశుధ్య పనులలో భాగంగా డ్రెయినేజీలను శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు.



నర్సన్నపల్లిలో మొక్కలకు నీళ్లు పడుతున్న గ్రామ కార్యదర్శి నవనీత

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



లింగాపూర్‌లో పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర దేవాలయం నుంచి పాత గ్రామ పంచాయతీ వరకు బీటీ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ రూ. 5 లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పడిగె సుగుణ, కాసర్ల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి నర్సారెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు బండారి రాంరెడ్డి, నాయకులు షానూర్, గంగుల నర్సారెడ్డి, మర్కంటి గంగదర్శనం, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించండి



భిక్కనూరు: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ గుప్త డిమాండ్ చేశారు. శుక్రవారం సౌత్ క్యాంపస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో 1,300 కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ధర్నాలో కాంట్రాక్టు అధ్యాపకులు యాలాద్రి, నరసయ్య, రమాదేవి, సునీత, నిరంజన్‌శర్మ, శ్రీకాంత్, సరిత, దిలీప్ పాల్గొన్నారు.

సమ్మెకు సహకరించాలి

బిచ్కుంద: సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వచ్చే నెల 5వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రాంచందర్ వెల్లడించారు. లబ్ధిదారులు సమ్మెకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన శుక్రవారం తహసీల్దార్ భరత్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డీలర్లకు ఇస్తున్న కమిషన్‌తో కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిందని, అందుకోసం డీలర్లు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. సరుకులు దిగుమతి కోసం హమాలీ చార్జీలు ప్రభుత్వం భరించాలని, ఎంఎల్‌ఎస్ పాయింట్ వద్ద వేబ్రిడ్జ్ ఏర్పాటు చేయాలనే తదితర డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు లక్ష్మన్, గంగాధర్, బాబా తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీలర్లు

స్వచ్ఛతపై దృష్టి సారించాలి

కామారెడ్డి టౌన్: పట్టణంలో స్వచ్ఛతపై దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ దేవేందర్ సూచించారు. అన్ని వార్డుల్లో శనివారం నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు మేరీ లైఫ్.. మేర స్వచ్ఛ్ షేహర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మెప్మా ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్పీలకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్ అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వస్తువులు, పాత బట్టలు, పనికిరాని ఇతర వస్తువులను వార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెంటర్ల ద్వారా సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

మద్నూర్: నిరుద్యోగుల కోసం బిచ్కుందలో 25వ తేదీన నిర్వహించనున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మెన్ కొండ గంగాధర్ పేర్కొన్నారు. డోంగ్లీ, మద్నూర్ మండలంలోని సలాబత్‌పూర్, శేఖాపూర్, డోంగ్లీ, పెద్ద టాక్లీ తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు మెగా జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. రెండు మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ అధ్యక్షులు బస్సీ పటేల్, శశాంక్‌పటేల్, సర్పంచ్ గఫార్, పాల్గొన్నారు.

మోతె సర్పంచ్‌పై ఫిర్యాదు

కామారెడ్డి క్రైం: చెరువులపై ఉండే హక్కుల విషయంలో మోతె సర్పంచ్ ఏలేటి రాంరెడ్డి అనవసరంగా కలుగజేసుకుని ఇబ్బందులకు గురి చేయడంతో పాటు దుర్భాషలాడుతున్నారని లింగంపేట మండలం మోతె గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సంఘం ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్, డీపీవోలకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ సంఘం పరిధిలో వ్యాపార విస్తీర్ణంలో ఉన్న చెరువులకు సంబంధించిన కౌలు రకం చెల్లించాలని మత్స్యశాఖ అధికారులు ఇటీవల నోటీసులు జారీ చేయగా 20వ తేదీన చెల్లించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. సర్పంచ్ రాంరెడ్డి చెరువులపై హక్కుల విషయంలో అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

కుల సంఘ భవన నిర్మాణాలకు నిధులు

దోమకొండ: మండలంలో కుల సంఘాల భవన ని ర్మాణాలకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రూ.1.25 లక్షలు మంజూరు చేసినట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గండ్ర మధుసూదన్‌రావ్ తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సొసైటీ చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్, ఎంపీటీసీ సభ్యులు నిమ్మశంకర్, కడారి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ పోశ య్య, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీను పాల్గొన్నారు.

ఉపాధి పనులతో కూలీలకు ప్రయోజనం



నర్సన్నపల్లిలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో శంకర్‌నాయక్



నాగిరెడ్డిపేటలో మాట్లాడుతున్న ఎంపీడీవో రఘు

కామారెడ్డి రూరల్: మండలంలోని నర్సన్నపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న ఫిష్‌పాండ్ పనులను శుక్రవారం ఎంపీడీవో శంకర్ నాయక్ పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం పూట మాత్రమే పనులు చేపట్టాలని సూచించారు. కూలీల సంఖ్య రోజూ 300 మందికి తగ్గకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్‌ను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతివనం, ఎవెన్యూ ప్లాంటేషన్, కంపోస్టు షెడ్‌లను పరిశీలించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శులు నవనీత, పీల్డ్ అసిస్టెంట్లు, అశోక్ తదితరులు ఉన్నారు.

నాగిరెడ్డిపేట: ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఘు సూచించారు. మండలంలోని బెజుగంచెరువు తండాలో శుక్రవారం స్థానికులతో ఆయన సమావేశం నిర్వహించారు. జాబ్‌కార్డులున్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులకు హాజరు కావాలన్నారు. సమావేశంలో తాండూర్ సొసైటీ డైరెక్టర్ కిషన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ పర్వీన్, బీఆర్‌ఎస్ నాయకులు హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట: నిబంధనల ప్రకారం ఉపాధి పనులు చేస్తే రోజుకు రూ. 272 కూలి వస్తుందని ఎంపీడీవో బాలకిషన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కూలీల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భాస్కర్, టీఏ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దాలి



సదాశివనగర్‌లో వీధులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి లక్ష్మినారాయణ



బాన్సువాడలో పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది

సదాశివనగర్: వీధులను శుభ్రపరచి గ్రామాలను అద్దంగా తీర్చిదిద్దాలని ప్రత్యేకాధికారి లక్ష్మినారాయణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో జరుగుతున్న పారిశుధ్య వారోత్సవాలను పరిశీలించారు. డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య, వార్డు సభ్యులు మమత, సంతోష్‌రెడ్డి, సాయిలు, శ్రీనివాస్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, ఎంపీవో సురేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, వీడీసీ చైర్మన్ కుమ్మరి రాజు పాల్గొన్నారు.

బాన్సువాడ : బాన్సువాడ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ పరిశీలించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రెయినేజీలను శుభ్రం చేయాలని, ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జుబేర్, కమిషనర్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్‌రెడ్డి, వార్డు ఆఫీసర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజ్, కౌన్సిలర్లు రమాదేవి, బాడి శ్రీనివాస్, అమేర్ పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని బొల్లారం, ధర్మారెడ్డి గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య పనులను మండల ప్రత్యేకాధికారి రఘునాథ్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, సత్యనారాయణ ఉన్నారు.



ధర్మారెడ్డి గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు..

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



పిట్లంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

పిట్లం: రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన పిట్లం, తిమ్మనగర్‌లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం తరలించేందుకు లారీల కొరత లేకుండా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ శప్తంరెడ్డి, మండల రైతు సమితి అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, తహసీల్దార్ రాంమోహన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

1.12 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

లింగంపేట: మండలంలో 2,281 మంది రైతుల నుంచి 1.12 లక్షల క్వింటాళ్లకు పైగా ధాన్యం కొనుగోలు చేసినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దేవేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 1,451 మంది రైతుల వివరాలు ట్యాబ్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే రైతుల బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ అవుతాయని తెలిపారు. డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కార్యక్రమంలో సీఈవో సందీప్, విఠల్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

■ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయం శుక్రవారం అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. డీపీవో శ్రీనివాస్, డీఎల్‌పీవో శ్రీనివాస్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక, మహరాష్ట్రకు చెందిన పలువురు భక్తులు పెద్ద ఎత్తున వచ్చారు. అర్చకులు అరవింద్ మహరాజ్ భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ అధికారులు వేణు, ఎంపీవో వెంకటనర్సయ్య, సర్పంచ్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

■ చాముండేశ్వరి ఆలయంలో నవచండీ యాగానికి భక్తుల తాకిడి



దోమకొండ: మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయంలో నవచండీయాగం నిర్వహించారు. హైదరాబాద్‌లో న్యాయవాదిగా పని చేస్తున్న భిక్కనూరుకు చెందిన పెద్దబచ్చగారి రాంరెడ్డి పూజలు నిర్వహించారు. పురాతన ఆలయాల అభివృద్ధికి తనవంతుగా ఆర్థిక సహాయం చేస్తానని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, సర్పంచ్ నల్లపు అంజలి, భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణు పాల్గొన్నారు.

■ సంతోషిమాత ఆలయంలో భక్తుల కిటకిట

భిక్కనూరు: మండల కేంద్రమైన భిక్కనూరులోని శ్రీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రీ నగరేశ్వరస్వామికి, శ్రీ సీతా రామచంద్ర స్వామికి, శ్రీసంతోషి మాతకు హారతి కార్యక్రమాలను జరిపించారు.

సంక్షిప్తం

సీడీసీ డైరెక్టర్‌కు సన్మానం

లింగంపేట: మండలంలోని మోతె గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డిని శుక్రవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ సన్మానించారు. సీడీసీ డైరెక్టర్‌గా నియమించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 21న నిర్వహించనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, తిర్మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను దత్తత తీసుకోవాలి

నస్రుల్లాబాద్: మండలంలోని ప్రతి ఒక్క అధికారి తమ కార్యాలయ ఆవరణలోని ఒక మొక్కను దత్తత తీసుకొని వాటిని రక్షించాలని ఎంపీవో రాము సూచించారు. వాటరింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజేష్, కారోబారి రతన్ ఉన్నారు.

25వ రోజుకు చేరిన దీక్షలు

భిక్కనూరు: ఎంఎస్‌ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా మండలంలోని కాచాపూర్ గ్రామంలో చేపడుతున్న నిరసన దీక్షలు 25వ రోజుకు చేరుకున్నాయి. విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు నిరసన దీక్షలో కూర్చొన్నారు.

ఎస్‌ఎస్‌జీ సర్వే

నాగిరెడ్డిపేట: మండలంలోని బొల్లారంలో శుక్రవారం అధికారులు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ (ఎస్‌ఎస్‌జీ) సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని వర్మీకంపోస్ట్ ఎరువు తయారీ, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, మరుగుదొడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్, ఎస్‌ఎస్‌జీ సభ్యుడు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఫీల్డ్‌అసిస్టెంట్ పర్వీనా తదితరులు పాల్గొన్నారు.

బోరు బావి తవ్వకం

పిట్లం: మండలంలోని రాంపూర్ ఎస్సీ కాలనీలో సర్పంచ్ నారాయణరెడ్డి బోరు బావి తవ్వకం పనులు చేపట్టారు.

బోరు మోటార్ ప్రారంభం

కామారెడ్డి రూరల్: సరంపల్లి బీడీ కాలనీలో శుక్రవారం సింగల్ ఫేజ్ మోటార్‌ను కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ ప్రారంభించారు. సమస్య తీర్చేందుకు సహకరించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

హుండీ లెక్కింపు

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో రెండు నెలల హుండీని శుక్రవారం లెక్కించారు. హుండీ ద్వారా రూ.2.80 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ప్రభురాంచంద్రం తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులకు బూట్ల వితరణ

కామారెడ్డి అర్బన్: అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన కె.అనిల్, ఆర్.సేవాగ్‌లను ప్రోత్సహించేందుకు వ్యాపారి టి.సుభాష్‌రెడ్డి క్రీడా బూట్లను వితరణ చేసినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జైపాల్ రెడ్డి, అనిల్‌కుమార్‌లు తెలిపారు.

గీత కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలి

కామారెడ్డి అర్బన్: కులవృత్తి ఆధారంగా జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులు, రజక తదితరు కులాలకు బీసీ బంధు పథకం కింద ఇస్తున్న రూ. లక్ష ఆర్థిక సహాన్ని గీత కార్మికులకు కూడా వర్తింప చేయాలని కామారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి.గోపిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.